**ఫౌండేషన్ విత్తనం:** సంవత్సర ప్రారంభంలో ప్రారంభ నిల్వ ఏమిలేదు. ఫౌండేషన్ ముడి విత్తనాన్ని శుద్ధి చేయగా వచ్చిన విత్తనం 831 క్వింటాళ్ళు. సేకరించిన విత్తనం 124 క్వింటాళ్ళు. మొత్తం ఫౌండేషన్ విత్తనం 955 క్వింటాళ్ళు, ఇందులో నుండి 770 క్వింటాళ్ళు విత్తనంగా, 107 క్వింటాళ్ళు ధాన్యంగా అమ్మినాయి. ముగింపు నిల్వ 78 క్వింటాళ్ళు కలదు.

**ట్రుత్‌ఫుల్ ముడి విత్తనం:** సంవత్సర ప్రారంభంలో 11,449 క్వింటాళ్ళ నిల్వ కలదు. ఈ సంవత్సరంలో 23,558 క్వింటాళ్ళ విత్తనాన్ని సేకరించినాయి. మొత్తం ట్రుత్‌ఫుల్ ముడి విత్తనం 35,007 క్వింటాళ్ళు, 8,347 క్వింటాళ్ళు ధాన్యంగా అమ్మినాయి. 15,048 క్వింటాళ్ళను శుద్ధి చేసినాయి. 289 క్వింటాళ్ళ తూకంలో భేదం వచ్చినది. ముగింపు నిల్వ 11,323 క్వింటాళ్ళు కలదు. 15,048 క్వింటాళ్ళను శుద్ధి చేయగా, 14,120 క్వింటాళ్ళ (94%) విత్తనం, 755 క్వింటాళ్ళ (5%) స్మాల్ సీడ్, 173 క్వింటాళ్ళ (1%) తరుగుదల వచ్చినది.

**ట్రుత్‌ఫుల్ విత్తనం:** సంవత్సర ప్రారంభంలో 149 క్వింటాళ్ళ నిల్వ కలదు. ట్రుత్‌ఫుల్ ముడి విత్తనాన్ని శుద్ధి చేయగా వచ్చిన విత్తనం 14,120 క్వింటాళ్ళు. సేకరించిన విత్తనం 227 క్వింటాళ్ళు. మొత్తం ట్రుత్‌ఫుల్ విత్తనం 14,496 క్వింటాళ్ళు. ఇందులో నుండి 14,367 క్వింటాళ్ళు విత్తనంగా అమ్మినాయి. 10 క్వింటాళ్ళు తూకంలో భేదం వచ్చినది. ముగింపు నిల్వ 119 క్వింటాళ్ళు కలదు.

2019-20లో (1.04.2019 నుండి 31.03.2020 వరకు) ముక్దుంపురం సంఘం రూ 14 లక్షల 63 వేల మిగులును ఆర్జించినది. సంఘానికి విత్తనం సరఫరా చేసిన సభ్యులకు ఈ సంఘం క్వింటాలుకు రూ 153ల చొప్పున ధరల వ్యత్యాసాన్ని అందించగలుగుతుంది. అదేవిధంగా 31.03.2020నాటికి ధర్మరాజుపల్లి సంఘం రూ 21 వేల మిగులును ఆర్జించినది. సంఘానికి విత్తనం సరఫరా చేసిన సభ్యులకు ఈ సంఘం క్వింటాలుకు రూ 0.40ల చొప్పున ధరల వ్యత్యాసాన్ని అందించగలుగుతుంది.

స్వకృషి ధాన్య విత్తన సంఘాలు నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందిస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటాయని సహవికాస ఆశిస్తున్నది.

- X -